ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 05.04.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈరోజు నిషేధిత సీపీఐ మావోయిస్టు సంస్థకు చెందిన 86 మంది స్వచ్ఛందంగా లొంగిపోయారు.
2. మావోయిస్టులు తమ ఆయుధాలు విడనాడి జనజీవన స్రవంతిలో చేరాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.
3. ఆదిలాబాద్ ఎయిర్ ఫోర్స్ విమానాశ్రయం నుంచి పౌర విమానయాన సేవలను ప్రారంభించేందుకు ఆమోదం లభించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలియజేశారు
4. తెలంగాణలో రానున్న 48 గంటల్లో ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తన రోజువారి నివేదికలో తెలియజేసింది.

------------------------------

**CPI:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈరోజు నిషేధిత సీపీఐ మావోయిస్టు సంస్థకు చెందిన 86 మంది స్వచ్ఛందంగా లొంగిపోయారు. వీరు మల్టీ జోన్ ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు సూపిరిండెంట్ రోహిత్ రాజ్, సిఆర్పిఎఫ్ అధికారులు ఎదుట లొంగిపోయారు. వీరు వివిధ మావుఇస్ట్ సంస్థలకు, విభాగాలకు

చెందినవారని, ఏరియా కమిటీ సభ్యులు నలుగురు, పార్టీ సభ్యులు 5, RPC కమిటీ సభ్యులు 8, RPC మిలీషియా 27 మంది ఉన్నారు. లొంగిపోయిన వారిలో మహిళలు 20 మంది ఉన్నారు. లొంగిపోయిన వారికి తక్షణసాయంగా ఒక్కొక్కరికి 25 వేల రూపాయిలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. మావోయిస్టుల్లో మార్పు తీసుకు వచ్చి వారిని జన జీవన స్రవంతిలో కలపడానికి, గిరిజన సమాజం అభివృద్ధికి జిల్లా పోలీసులు చేస్తున్న ఆపరేషన్ చేయూత ఫలితమే ఈ రోజు జరిగిన లొంగుబాటు అని ఐ జి పి చెప్పారు.

------------- **బైట్** ------------

కాగా, గడిచిన నాలుగు నెలల్లో మొత్తం 224 మంది మావోయిస్టులు లొంగిపోయారు అని వారికి అవసరమైన ఆర్థిక సాయం అందించామని ఐ జి పి తెలిపారు.

**PTC**

--------------------------

**AMIT SHAH:** వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి చత్తీస్గఢ్ లో నక్సలైట్ తీవ్రవాదాన్ని అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. చత్తీస్గఢ్లోని దంతేవాడ జిల్లాలో బస్తర్ పండుమ్ గిరిజన ఉత్సవ ముగింపు కార్యక్రమాల్లో మాట్లాడుతూ ఆయన మావోయిస్టులు తమ ఆయుధాలు విడనాడి జనజీవన స్రవంతిలో చేరాలని పిలుపునిచ్చారు.

**NSD**

-----------------------

**RESCUE:** నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బిసి సొరంగంలో సహాయ రక్షణ చర్యలు మరింత వేగంగా కొనసాగుతున్నాయి ఈ సహాయ చర్యల గురించి వివరిస్తూ ఎస్ఎల్బిసి టన్నెల్ ప్రాజెక్టు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సొరంగంలో ఇంకా చిక్కుకొని ఉన్న ఆరుగురి ఆచూకీ కోసం చర్యలు ముమ్మరం చేశారని చెప్పారు కేంద్ర రాష్ట్ర సహాయ బృందాలు పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్ని రకాల క్లిష్ట పరిస్థితులను అధిగమించి సహాయ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రాష్ట్ర సేద్యపు నీటి శాఖాధికారులు ఘటన స్థలంలో సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తున్నారు.

**PN**

------------------------

**AIRPORT:** ఆదిలాబాద్ ఎయిర్ ఫోర్స్ విమానాశ్రయం నుంచి పౌర విమానయాన సేవలను ప్రారంభించేందుకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆమోదం తెలియజేశారు తమ జిల్లాలో విమానాశ్రయం కావాలని ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ఇది ఒక ముందడుగు. ఈ ఆమోదం తెప్పించడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు పౌర

విమానయాన సేవలతో పాటు ఎయిర్ ఫోర్స్ శిక్షణ సంస్థను కూడా అదే ప్రదేశంలో ఏర్పాటు చేస్తారని ఆయన ధ్రువీకరించారు.

PN

-----------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**BANDI SANJAY:** తిరుమల తిరుపతి దేవస్థానం కరీంనగర్ జిల్లాలో తలపెట్టిన ఆలయ నిర్మాణం పనులను వేగవంతం చేయాలని కేంద్ర హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడుని కోరారు చైర్మన్ కొక లేఖ రాస్తూ ఆయన 2003లో భూమి పూజ చేసినప్పటికీ నిర్మాణం పనుల్లో ప్రగతి లేదని అన్నారు. కరీంనగర్ ప్రాజెక్ట్ ను వేగవంతం చేయడం అతి ముఖ్యమని మంత్రి లేఖలో వివరించారు.

PN

-----------------------

**TRIBUTES:** సామాజిక సంస్కర్త సామ్యవాద నాయకుడు స్వాతంత్ర

సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో ఎల్బీ స్టేడియం వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ మొదలైన వారు ఆయన వెంట ఉన్నారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అసమానమైన సేవలు అందించారని 118 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు అత్యంత పేద కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ దేశంలో అత్యున్నత పదవులకు తన అంకిత భావం కృషి కారణంగా ఎదిగారని ముఖ్యమంత్రి అన్నారు.

**MIDDAY**

--------------------

**GADWAL:** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రాం అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారతదేశం గర్వించదగ్గ ధళిత నాయకులు అని తెలిపారు.

**PTC**

-----------------------

**RICE:** తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ పథకానికి ప్రజల వద్ద నుంచి అనూహ్యామైన స్పందన లభించిందని, ఇది భారత దేశంలోనే అతిపెద్ద ఆహార భద్రత పథకం అని ప్రశంసలు అందుకుంటోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ మంత్రి ప్రజా సంక్షేమ రంగంలో ఇది కీలకమైన పథకం అని చెప్పారు దాదాపు మూడు కోట్ల 10 లక్షల మంది ప్రజలు అంటే రాష్ట్ర జనాభాలో 85% మంది ఈ కార్యక్రమంలో ద్వారా ప్రయోజనం పొందుతున్నారని. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

**PN**

-------------------------

**MULUGU:** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం చిరుతపల్లి గ్రామంలో ఇద్దరు మొక్కజొన్న రైతులు ఆత్మహత్య చేసుకున్న ఘటనతో విషయం జాతీయ ఎస్టీ కమిషన్ కు చేరింది.దాంతో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబెర్ జాటోథ్ హుస్సేన్ నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి చిరుతపల్లిలో పర్యటించి బాధిత రైతు కుటుంబాలను పరామర్శించి మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

---------- **బైట్** ----------

**PTC**

------------------------

**JOB MELA:** జాబ్ మేళాతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలతో పాటుగా, స్థానిక నిరుద్యోగులకు కూడా కొంతమందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట డిగ్రీ, కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు. గంభీరావుపేట మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా 120 మంది విద్యార్థులు పాల్గొన్నారని.. అందులో 45 మందికి నియామక పత్రాలను అందజేశామని అకాశవాణికి చెప్పారు.

**---------- బైట్ ----------**

**PTC**

------------------------

**WEATHER:** తెలంగాణలో రానున్న 48 గంటల్లో ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తన రోజువారి నివేదికలో తెలియజేసింది. సోమవారం నాడు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురుస్తుందని రానున్న 48 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో వేడి వాతావరణం నెలకొంటుందని వాతావరణ శాఖ తెలియజేసింది. గత 24 గంటల్లో తెలంగాణలో అక్కడక్కడ వర్షం కురిసింది. అత్యధికంగా 37°c ఉష్ణోగ్రత నిన్న ఖమ్మం నిజామాబాద్ లో నమోదయింది. అనేక జిల్లాలో ఈరోజు ఉష్ణోగ్రతలు పెరిగాయి

అదిలాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్ నిజామాబాద్ మంచిర్యాల జగిత్యాల కరీంనగర్ లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు ఈరోజు నమోదయ్యాయి.

**PN**

------------------------

**IPL:** IPL Cricketలో Delhi Capitals జట్టు Chennai Super Kingsకి 184 పరుగుల విజయలక్ష్యాన్ని నిర్దేశించగా బదులుగా చెన్నై జట్టు కడపటి వార్తలు అందేసరికి 8.2 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది. Chennai Chepuak stadium ఈ మ్యాచ్ జరుగుతోంది. Delhi Capitals toss గెలిచి 183/6 చెయ్యగా, KL Rahul 51 బంతుల్లో 77 పరుగులు చేశారు.

**NSD**

--------------------------

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 5th APRIL, 2025**

**SDP: MGL** **PAGE NO: 01**

**BANDI SANJAY**: Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar, urged the Tirumala Tirupati Devasthanams (TTD) Chairman BR Naidu to expedite the construction of a temple in Karimnagar District. In a letter to the Chairman B R Naidu he said though Bhoomi Pooja was done in 2003 there was no progress of works. The Minister highlighted the importance of accelerating the Karimnagar project. PN---5

**AIRPORT**: In a major boost to regional connectivity, Defense Minister Rajnath Singh has given the green signal for starting civil aviation services at the Adilabad Air Force Airport. This marks a crucial step toward realising the long-standing demand of the people of Adilabad for an operational airport. In a statement today Union Minister and BJP State President Kishan Reddy, who played a key role in pushing this initiative, expressed his gratitude to Prime Minister Narendra Modi,

Defense Minister Rajnath Singh, and Civil Aviation Minister Ram Mohan Naidu. He confirmed that an Air Force Training Institute will also be established at the site, alongside civil aviation operations. PN---9

**RESCUE**: Rescue operations at the Srisailam Left Bank Canal (SLBC) tunnel in Domalapenta village in Nagarkurnool district, continued with renewed momentum. SLBC Tunnel Special Officer Shivshankar Loteti, provided an update on ongoing operations. Today Loteti stated that efforts have been significantly accelerated to trace the remaining six individuals trapped following the recent accident inside the tunnel. He emphasised that both Central and State rescue teams are working in full coordination, overcoming various challenges to ensure uninterrupted rescue operations. Officials from Geological Survey of India (GSI) and the State Irrigation Department present at the site are offering technical guidance. PN---9

**WEATHER**: Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur in Telangana next 48 hours. Meteorological Centre said in its daily weather report that light to moderate rain is likely to occur on Monday. Dry weather is likely to prevail in Telangana during the next 48 hours. No large change in maximum temperatures today. Rain occurred at one or two places in Telangana during the last 24 hours and highest maximum temperature of 37 degrees Celsius was recorded at Khammam and Nizamabad yesterday, the report added. PN—7-30

**RICE**: State Irrigation & Civil Supplies Minister Capt N Uttam Kumar Reddy said free fine rice distribution scheme has received an overwhelming response from the public and is being hailed as India's largest food security initiative. Speaking with District Collectors along with Chief Secretary Santhi Kumari through video conference yesterday, the Minister said the scheme is a game-changer in public welfare. The Minister said nearly 3.10 crore people, or 85 per cent of the State's population, will benefit from this programme and called it a model of social justice. Each beneficiary receives 6 kg of fine rice per month. PN---8

**CPI**: In a significant development, 86 members of the out lawed CPI (Maoist) party surrendered before IGP, Multi-Zone-I S Chandrasekhar Reddy in Bhadradri Kothagudem district today. Addressing the media, IGP Chandrasekhar Reddy stated that the surrendered individuals belonged to various Maoist formations: Area Committee Members – 4, Party Members – 5, RPC Committee – 8, RPC Militia – 27, among others. He said these individuals decided to renounce the path of violence and return to the mainstream after being inspired by the Telangana Police Department's "Operation Cheyutha" — a programme designed to promote the welfare of surrendered Maoists and the development of tribal (Adivasi) communities. So far in 2025, a total of 224 Maoist cadres from various categories have surrendered across the two affected districts he added. PTC BHADRADI-11

**UGC- ABROAD:** University Grants Commission (UGC) has decided to establish a standardized equivalence framework for students who completed their education

abroad and want to integrate into India's higher education system or workforce. UGC in its notification stated that the commission has developed a transparent, technology-driven mechanism for recognizing foreign qualifications from schools and higher education institutes. UGC Chairman, Mamidala Jagadesh Kumar said that this move is crucial given the National Education Policy (NEP) 2020's vision of transforming India into a global study destination. He added, if Indian institutions are to attract international students, India must ensure fair recognition of degrees earned abroad. NSD-10

**DRUG:** The Telangana Anti-Narcotics Bureau (TGANB) along with Cyberabad Police have busted a drug racket and arrested two Nigerians and a Forex agent by breaking the money trail and preventing money laundering of drug money in Upparpally of Hyderabad. Officials seized 15 grams of Cocaine, 50 grams of MDMA and cash amounting to 45,000 rupees. The arrested persons are Ugwu Ikechukwu alias Emma, Chukwu Ogbonna alias Big Joe both drug peddlers from Nigeria staying in Hyderabad and Mohd Mateen Siddiqui, Forex agent from Hyderabad. According to the TGANB Director Sandeep Shandilya,, the kingpin of this racket Ebuka Suzee earlier came to India on Tourist Visa and developed his base of supplying drugs in Hyderabad and Bengaluru assisted by his brother Ezeonyili Franklin Uchenna. Police are look out for some more persons in the racket. PTC HYD---11

**TRIBUTES**: Rich tributes were paid to Babu Jagjivan Ram, social reformer and freedom fighter on the occasion of his birth anniversary across the State today. Minister Revanth Reddy paid rich floral tributes to Dr. Babu Jagjivan Ram on his birth anniversary at his statue near LB Stadium in Hyderabad. The Chief Minister was accompanied by Deputy Chief Minister Mallu Bhatti Vikramarka, Minister Ponnam Prabhakar and others. Chief Minister hailed Dr. Babu Jagjivan Ram for his inspiring unparalleled services to the country. Remembering Babu Jagjivan Ram's services on the occasion of the national leader's 118th birth anniversary, Reddy said Ram was born in a poor family and rose to the highest position with his unwavering dedication. Several programs were held across the State on the occasion. Large number of people public representatives and others respects Babu Jagjivan Ram. MID DAY-10

**AMIT SHAH:** Union Home Minister Amit Shah reiterated the resolve that red terror will end in Chhattisgarh by the end of March next year. Addressing the closing ceremony of Bastar Pandum in Dantewada in Chhattisgarh today, the Union Home Minister appealed to Maoists to lay down their arms and join the mainstream.. NSD-4

**ADD WEATHER:** Temporatures have gone up again today in many districts. Adilabad, Komurambheem Asifabad, Nizaqmabad, Mancherial, Jagitial and Karimnagar recorded over and above 40 degrees Celsius today. MSL

In IPL T20 Cricket, Delhi Capitals is facing Chennai Super Kings in Chennai Chepuak stadium this afternoon. Delhi Capitals which won the toss posted a competitive 183/6 after opting to bat first. Right Hand Batter KL Rahul, hit a stellar knock of 77 off 51 balls.. As per the latest score board Chennai Super Kings made ________runs with the loss of __________wickets in _________overs. Rajasthan Royals will face Punjab Kings this evening in Chandigarh.

**HEADLINES**

1. Eighty Six members of the out lawed CPI (Maoist) party surrendered before Bhadradri Kothagudem Police today.
2. Union Home Minister appealed to Maoists to lay down their arms and join the mainstream
3. Efforts have been significantly accelerated to trace the remaining six individuals trapped in SLBC accident at Domalpenta in Nagarkurnool district.
4. Rich tributes were paid to social reformer and freedom fighter Dr. Babu Jagjivan Ram, on the occasion of his birth anniversary across the State today.

**ORDER:**

**CPI – AMIT SHAH – RESCUE – AIRPORT – UGC BOARD -**

**BREAK:**

**BANDI SANJAY – TRIBUTES – RICE – WEATHER – ADD WEATHER – IPL** - OTHER ITEMS IF ANY….